క్లుప్తంగా

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్ గౌతమ్‌ను సన్మానిస్తున్న భక్త రామదాసు కళాపీఠం ప్రతినిధులు

నేలకొండపల్లి: జిల్లా కలెక్టర్‌గా పని చేసి బదిలీపై వెళ్తున్న వీ.పీ.గౌతమ్‌కు నేలకొండపల్లి భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యాన ఘనంగా సన్మానించారు. సోమవారం ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలిసి సన్మానించి రామదాసు చిత్రపటాన్ని బహూకరించారు. స్థానిక రామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి, జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కలెక్టర్ అందించిన సహాయ సహకారాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్, మన్నె కోటేశ్వరరావు, కర్నాటి శంకర్‌రావు, ఓరుగంటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీపీటీఎఫ్ నాయకులు

ఖమ్మం సహకారనగర్: జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం టీపీటీఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఏవీ నాగేశ్వరరావు, ఎస్.విజయ్‌లు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి మాట్లాడారు. జిల్లాలో కలెక్టర్‌గా విద్యారంగ అభివృద్ధితో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరించారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌సుందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీమ్‌రావు యశ్వంత్ అంబేడ్కర్‌కు సన్మానం



యశ్వంత్ అంబేడ్కర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మనవడు బీమ్‌రావు యశ్వంత్ అంబేడ్కర్‌ను బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ ఖమ్మంలో పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఆయన వెంట మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం, కొట్టి సుధాకర్, తప్పేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 11 కేవీ పాకబండ ఫీడర్ లైన్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఖమ్మం అర్బన్ సెక్షన్ ఏఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గొల్లగూడెం రోడ్డు, ఈద్గా ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మనమే
వినోద	హరోమ్ హర
సాయిరాం	ఇంద్రాని ఎపిక్ 1
ఆదిత్య	రాజధాని రౌడీ
శ్రీనివాస	మహారాజ
సుందర్	లవ్ మౌళి

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	68	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	84		20
కాకర	78	చుక్కకూర	3
బీర	84		20
దొండ	44	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	110	గోంగూర	3
గోరుచిక్కుడు	64		10
క్యాబేజీ	30	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	26		20
ఆలుగడ్డ	40	కొత్తిమీర	1
చామగడ్డ	48		50
క్యారెట్	56	పుదీన	1
క్యాప్సికం	90		30

-ఖమ్మం వ్యవసాయం



పేద, ధనిక తారతమ్యాలు లేకుండా, రాగద్వేషాలకు అతీతంగా బక్రీద్ పండుగను సోమవారం ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే లేచి ఈద్గా, మసీదులకు చేరుకొని నమాజ్ చేశారు. అనంతరం మతపెద్దలు పండగ విశిష్టతను వివరించాక ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పేదలకు నగదు, దుస్తులు పంపిణీ చేశారు. పోలీస్ అధికారులు ప్రార్థన మందిర పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కాగా, పలువురు మత గురువులు, పోలీస్ అధికారులను ముస్లింలు సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్

ఆత్మీయతకు ప్రతీక బక్రీద్



నమాజ్ చేస్తున్న ముస్లింలు, మత గురువు మౌలానా



నేలకొండపల్లి: రాజేశ్వరపురంలో మత గురువును సన్మానిస్తున్న దృశ్యం



ప్రార్థన చేసేందుకు గొల్లగూడెం ఈద్గాకు వస్తున్న ముస్లింలు



ఖమ్మంఅర్బన్: గొల్లగూడెం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన చేస్తున్న ముస్లింలు



నేలకొండపల్లి: రాజేశ్వరపురంలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకుంటున్న ముస్లింలు



ఖమ్మంఅర్బన్: నగర ఏసీపీ రమణమూర్తిని సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు



గొల్లగూడెం ఈద్గాలో చిన్నారుల ప్రార్థన



ఆలింగనం చేసుకుంటూ ఇలా..

వసతి గృహాల గోడు పట్టదా?

ఖమ్మంమయూరిసెంటర్: సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను, విద్యార్థుల గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవనంలో జరిగిన సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనా వసతిగృహాలకు వచ్చిన విద్యార్థులకు సమస్యలే స్వాగతం పలుకుతున్నాయన్నారు. సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల పట్ల అధికారులు, పాలకులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇలా ఏ శాఖకు చెందిన వసతిగృహాల్లోనూ సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఉండలేని పరిస్థితి ఉందన్నారు. వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్‌బుక్స్, బెడ్‌షీట్లు, ప్లేట్లు, గ్లాసులు, ట్రంకు పెట్టెలు ఇవ్వాలని కోరారు. శిథిలావస్థ భవనాలను తొలగించి, కొత్త భవనాలను నిర్మించాలన్నారు. వసతిగృహాల సమస్యలపై పోరాటాలు చేసేందుకు తమ సంఘం కార్యాచరణ రూపొందిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా సహాయ కార్యదర్శులు శివ, వంశీ, నాయకులు రాకేష్, రోహిత్, బాలాజీ, ప్రతాప్, ప్రభాస్, నవీన్, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

శిక్షణా తరగతులను విజయవంతం చేయండి

తిరుమలాయపాలెం: ఈ నెల 21, 22 తేదీలలో జరిగే సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. సోమవారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, చేయాల్సిన పోరాటాలు, అనుసరించాల్సిన విధానాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తరగతుల్లో వర్తమాన రాజకీయాలను బోధించడం, సరళీకరణ విధానాలు, పార్టీ నిర్మాణం గురించి వివరించనున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీను

విద్యుత్ ప్రజావాణిని వినియోగించుకోండి

కూసుమంచి: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి ఏడీఏ కోక్యానాయక్ అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం సబ్ డివిజన్ ఆఫీసులతో పాటు సెక్షన్ ఆఫీసుల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని, ప్రతీ ఫిర్యాదును నిర్దీత గడువులోగా పరిష్కరించబడుతున్నారు. అంతేకాక తమ సంస్థ వెబ్‌సైట్ నుంచి కూడా ఫిర్యాదులు చేయొచ్చని ఏడీఏ వినియోగదారులకు సూచించారు.

అటెన్షన్ ప్లీజ్

తుప్పపట్టి.. చెత్త పాలై!



స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామ పంచాయతీల్లో చెత్తను తరలించేందుకు ప్రభుత్వం గత కొన్నేళ్ల క్రితం రిక్షాలను జీపీలకు అందించింది. కొన్ని నెలలు గడిచిన తర్వాత ప్రతీ పంచాయతీకి ఓ ట్రాక్టర్‌ను సైతం సమకూర్చింది. దీంతో గతంలో అరకొరగా వినియోగించిన రిక్షాలు పూర్తిగా పక్కన పడేశారు. దీంతో ఆ రిక్షాలన్నీ అయా పంచాయతీల్లోని ఖాళీ ప్రదేశాల్లో చెత్త పాలయ్యాయి. ఈనేపథ్యాన రఘునాథపాలెంలో గ్రామ పంచాయతీ సమీపాన ఉన్న ఆరోగ్య కేంద్రం పక్కనే ఖాళీ స్థలంలో ఏపుగా పిచ్చిరొట్ట పెరగడంతో పాటు రిక్షాలు సైతం మూలనపడ్డాయి. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా అధికారులు పాడైన చెత్త రిక్షాలను తొలగించాలని కోరుతున్నారు.

-రఘునాథపాలెం

కాంగ్రెస్ నేతకు పరామర్శ

ఖమ్మంవన్‌టౌన్: గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామిశెట్టి మనోహర్‌నాయుడుని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్కా శేఖర్‌గౌడ్, మల్లెల అజయ్, మోతుకూరి ధర్మారావు, కల్లీ వెంకట్, పమ్మి అశోక్ తదితరులున్నారు.

నివాళి..

కామేపల్లి: మండలంలోని బర్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆలోత్ లాల్య గత కొద్ది రోజులుగా అనారోగ్యం బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాంనాయక్, మున్నా నాయక్, ప్రేమ్‌కుమార్, బాస్‌సింగ్, బానోత్ బాబునాయక్, భూక్యా బాలునాయక్, జైత్రాం, చిన్ననాయక్, భూక్యా కిషన్, ఆలోత్ నందు తదితరులు ఉన్నారు.

మాదిగల కవాతును జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్య

ఖమ్మం మామిళ్లగూడెం: ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి మూడు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా వరంగల్‌లో జూలై 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యాన నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నాయకులు కోరారు. సోమవారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ నెల 27న ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యాన జెడ్పీసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట యువకులతో సన్నాహక కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నియోజనవర్గ ఇన్‌చార్జ్ తూరుగంటి అంజయ్య, నాయకులు రాము, సైదులు, జనార్దన్, నాగేశ్వరరావు, మోహన్, రాములు, వీరన్న, యేసు, నాగరాజు, శ్రీను, వెంకటరత్నం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోచారంలో గంగమ్మతల్లి బోనాలు



బోనాలతో వచ్చిన మహిళలు

కూసుమంచి: మండలంలోని పోచారం గ్రామంలో సోమవారం గంగమ్మతల్లి బోనాల పండుగ ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలు, మేళ తాళాలతో ఊరేగుతూ గంగమ్మతల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి, పంటలతో అందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడులో గల సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిషేక పూజలు చేసి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి యాదగిరి, వైస్ చైర్మన్ దిరిశాల పెద్ద వెంకటేశ్వర్లు, కార్యదర్శి వల్లభనేని వెంకట అప్పారావు, సహాయ కార్యదర్శి దాసరి హరికృష్ణ, కోశాధికారి పిట్టల మల్లయ్య, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రంలోని జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇప్పుడు కూడా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇళ్ల స్థలాలు ఇచ్చేది కాంగ్రెస్సేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు సోమవారం ఖమ్మంలో డిప్యూటీ సీఎంకు వినతపత్రం అందజేశారు. ఈసందర్భంగా భట్టి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. ప్రస్తుతం ప్రజాపాలన కొనసాగుతున్నందున దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, నాయకులు మందటి వెంకటరమణ, రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, గుద్దేటి రమేష్, యలమందల జగదీష్, కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్.చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.



భట్టికి వినతిపత్రం ఇస్తున్న టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు

పీడీఎస్‌యూ ఆధ్వర్యాన దిష్టిబొమ్మ దహనం

ఖమ్మంమయూరిసెంటర్: నీట్ యూజీ ఎంట్రన్స్‌లో జరిగిన అవకతవకలపై స్పందించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ నేతలు సోమవారం నగరంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్‌లు మాట్లాడుతూ.. ప్రశ్నాపత్రాలను విక్రయించిన వారిని అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నా మోదీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 67 మంది విద్యార్థులకు మొదటి ర్యాంకు ఎలా వస్తుందని, సమగ్ర విచారణ జరిపితే అవకతవకలన్నీ బయటపడతాయని అన్నారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులు సంజాయిషీ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కరుణ్, కార్తీక్, మణికంఠ, విష్ణు, నరేందర్, లాల్ పాషా, భూమిక, కావ్య, స్పందన, అఖిల, అనూష తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

కామేపల్లి: మండలంలోని ముచ్చర్ల–జాస్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించారు. 2000–2001 బ్యాచ్‌కు చెందిన విద్యార్థి గొర్రె రాఘవులు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిత్రులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేముల వెంకట్‌నారాయణ, కుడితి నరేష్, కొరివి కోటయ్య, కోలా దర్గయ్య, ఈసుబ్, రవికుమార్, దేవండ్ల గురుమూర్తి తదితరులున్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందిస్తున్న తోటి స్నేహితులు

ఖబరస్థాన్‌లో సమాధుల కూల్చివేత

కూసుమంచి: మండలంలోని చౌటపల్లి గ్రామంలోని ముస్లింల శ్మశాన వాటిక (ఖబరస్థాన్)లో కొందరు గుర్తు తెలియని దుండగులు చెట్లను నరికివేయడంతో పాటు పలు సమాధులను కూల్చివేశారు. దీంతో ఆగ్రహించిన ముస్లింలు ఖబరస్థాన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..అధికారులకు ఫిర్యాదు చేశారు.



సమాధులు కూల్చివేసిన దుండగులు

రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రేషన్ కార్డు లింక్ చేయాలని అధికారులు నిర్ణయించడం మంచిది కాదని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుణమాఫీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నాన్చుడు వైఖరి అవలంభిస్తుందని, గతంలో 2 ఎకరాలకు పైన ఉన్న రైతులకు ట్రాక్టర్, నాలుగు చక్రాల బండ్లు ఉన్నాయని చెప్పి రైతుల రేషన్ కార్డులు తీసివేసిందని, మళ్లీ ఇలా రేషన్ కార్డు నిబంధన పెట్టడం సరికాదన్నారు. ఈ నిర్ణయం ఎన్నికల హామీకి విరుద్ధంగా ఉందని విమర్శించారు. నిబంధనలు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.

తాగునీటి సమస్య తీర్చండి..

కామేపల్లి: మండలంలోని నెమలిపురి సక్రుతండా గుంపుకు గత 15 రోజులుగా పైపులైన్ లీకేజీ కారణంగా తాగునీటి సమస్య ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చొరవ చూపి తాగునీటి సమస్యను తీర్చాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే పైపులైన్‌కు అదే గ్రామానికి చెందిన ఓ రైతు కావాలనే పగలకొట్టారని, దీంతో ప్రతీసారి ఈ సమస్య ఏర్పడుతుందని కొంతమంది అంటున్నారు. ఈ విషయాన్ని కార్యదర్శి కోటేశ్వరరావును అడుగగా రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరించి తాగునీటి ఎద్దడి లేకుండా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.